ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
10 ఏప్రిల్
2025





# రాష్ట్ర సంపదను బీఆర్ఎస్ సర్కార్ దోచుకుతింటే..

## కాంగ్రెస్ ప్రభుత్వం సంపద పెంచి ప్రజలకు పంచుతోంది

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** రాష్ట్రాన్ని పదేళ్ల పాటు ఏలిన బీఆర్ఎస్ సర్కార్ లో బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుతింటే.. ప్రజల మద్దతుతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంపదను పెంచి అదే ప్రజలకు పంచుతోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. బుధవారం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయం ప్రాంగణంలో ఆలేరు నియోజకవర్గంలో ఎనిమిది మండలాలకు చెందిన 470 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ లూటీ చేస్తే.. ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి దేశ, విదేశాల నుండి పెట్టుబడులను తెస్తూ సంపద పెంచుతున్నారని పేర్కొన్నారు. కల్వకుంట్ల కరప్షన్ పాలన కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుంటే.. బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చి తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందేమోనని భయపడి.. బీఆర్ఎస్ నాయకులు యువతను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధిపొందాలని కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ళ పాటు బీఆర్ఎస్ ఆగడాలు భరించలేక కాంగ్రెస్ పార్టీకి పగ్గాలు అప్పగించిన ప్రజలు.. మళ్లీ బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయే అమాయకులు కారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సంక్షేమనే ధ్యేయంగా ముందుకు సాగుతామన్న ఆయన.. రాష్ట్ర సంపద పెంచి ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరవేయడమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్యా మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, జిల్లా నాయకుడు దుంబాల వెంకట్ రెడ్డి, మండల నాయకుడు శిఖ ఉపేందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు కళ్లెం జహంగీర్ గౌడ్, పలు గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ప్రతిభ చాటిన మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థులు



నకిరేకల్ రోమింగ్ న్యూస్: హైదరాబాద్ రవీంద్రభారతిలో స్టేట్ లెవెల్ ,జోనల్ లెవెల్ లో నిర్వహించిన ఎక్స్ ఫ్లోరా టాలెంట్ టెస్టులో పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచగా ప్రథమ ద్వితీయ బహుమతులు దక్కాయి మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థు లు సాయిరాం, దేవాన్స్ రితిక లకు రిటైర్డు జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు , ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ స్కూల్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ రాజు సంఘాని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కనుకుంట్ల సునీత వెంకట్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు



నకిరేకల్ రోమింగ్ న్యూస్: తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జన్మదిన%శీ% ఉన్న పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏప్రిల్ నెలలో జన్మదినం గల శంకర్ రెడ్డి కట్ట వెంకటరెడ్డి కోట నాగభూషణం ఆనందం బొబ్బిలి శేఖర్ రెడ్డి వంటల రామలింగం పోతుల వెంకటనారాయణ టి కృష్ణమూర్తి ఎం రాములు టి లక్ష్మి లకు సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారిని సన్మానించారు సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏవీ ఎం విద్యాసంస్థల అధినేత నూతనంగా నిర్మించబోయే భవన నిర్మాణ చైర్మన్ కందాల పాపిరెడ్డి కన్వీనర్ వీరమల్ల రవీందర్ కార్యదర్శి కందుల సోమయ్య కోశాధికారి బిక్షం రెడ్డి బాదిని లింగయ్య శివకోటి ఆంజనేయులు చిక్కు రవీందర్ కప్పల అంజయ్య పోలీస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సామూహిక జన్మదిన వేడుకలకు కీర్తిశేషులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు దుగ్యాల కిష్టయ్య జ్ఞాపకార్థం అమెరికాలో ఆయన కుమారుడు ఈ సందర్భంగా భోజనం ఏర్పాటు చేయించారు టి లక్ష్మి జాల శంకర్ రెడ్డి స్వీట్లు అందజేశారు.

# హస్తకళలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం





## - తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: రాష్ట్రంలో హస్తకళలను ప్రోత్సహించి హస్తకళాకారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి, ఎండోమెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న యాదగిరిగుట్టపైన 'తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'గోల్కొండ హస్తకళల విక్రయశాల'ను బుధవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హస్తకళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా.. మార్కెటింగ్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. హస్తకళలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇక కొండపైన అందుబాటులోకి వచ్చిన గోల్కొండ హస్తకళల విక్రయశాలలో.. రాష్ట్రానికి చెందిన హస్తకళలే కాకుండా ఇతర రాష్ట్రాల హస్తకళలకు సంబంధించిన వస్తువులు సైతం విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులు గోల్కొండ హస్తకళల విక్రయశాలను సందర్శించి నచ్చిన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. తద్వారా హస్తకళను ప్రోత్సహించడమే కాకుండా హస్తకళాకారులకు ఉపాధి కల్పించడానికి తోడ్పాటు అందించినవారవుతారని పేర్కొన్నారు. కొండపైన ఏర్పాటు చేసిన గోల్కొండ హస్తకళల విక్రయశాల.. రాష్ట్రానికి, హస్తకళాకారులకు మంచి లాభాలు తెచ్చిపెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొండపైన గోల్కొండ హస్తకళల విక్రయశాల ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయించిన ఆలయ ఈవో భాస్కర్ రావుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఓఎస్డీ భాషా, ఆలయ ఈవో భాస్కర్ రావు, తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ సిబ్బంది మసూద్ అలీ, వేణుగోపాల్, గాయత్రి, సుల్తానా, శ్రీపాణి, మహేందర్ రావు ఉన్నారు.

# మదర్ డెయిరీ చైర్మన్ పై అవిశ్వాసం కథనాలు అవాస్తవం



## - మదర్ డెయిరీ డైరెక్టర్లు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మదర్ డెయిరీ డైరెక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి సంస్థ డైరెక్టర్లు ప్రెస్ మీట్ పెట్టి స్పష్టత ఇచ్చారు. కొన్ని పేపర్లలో మదర్ డెయిరీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు, అంతేకాకుండా చైర్మన్ పదవికి మధుసూదన్ రెడ్డి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన కథనాలు వంద శాతం కల్పితమని కొట్టిపడేశారు. మదర్ డెయిరీని అబాసుపాలు చేయడా నికి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. రాష్ట్రంలో నిత్యం ఏదో రకమైన అలజడి సృష్టించి రాజకీయ లబ్ధిపొందడానికి ప్రతిపక్షాలు పన్నాగాలు పన్నుతు న్నారని, అందులో భాగంగానే మదర్ డెయిరీలో ఏదో జరుగుతున్నట్లు, చైర్మన్ రాజీనామా చేస్తున్నట్లు, చైర్మన్ పై డైరెక్టర్లు అవిశ్వాసం పెడుతున్నట్లు తప్పుడు ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. అప్పుల్లో ఉన్న మదర్ డెయిరీని కాపాడుకోవడానికి ప్రభుత్వం నుండి గ్రాంట్ ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిశామని, అంతేతప్ప చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. చైర్మన్ తో పాటు డైరెక్టర్లమంతా కలిసికట్టుగా ఉన్నామని, తమలో ఎలాంటి విభేదాలు లేవని క్లారిటీ ఇచ్చారు. మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మరో ఐదేళ్ల పాటు ఉంటారని, చైర్మన్ తో కలిసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. అప్పుల్లో ఉన్న మదర్ డెయిరీని గట్టెక్కించడానికి నిధులు మంజూరు చేపిస్తామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారని, ఇదే విషయంపై చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా అపాయింట్ ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు శ్రీశైలం, నర్సింహులు, ప్రభాకర్ రెడ్డి, జంగయ్య, రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉప్పల్ రెడ్డి ఉన్నారు.

# ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు పెండింగ్ పెట్టొద్దు

## యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు మీసేవ కేంద్రాల ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు అందజేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. యాదగిరిగుట్ట, తుర్కపల్లి, రాజాపేట తహశీల్దార్ కార్యాలయాలు, తుర్కపల్లి ఎంపీడీవో ఆఫీస్ లో బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫీల్డ్ విజిట్ చేయకుండా తప్పుడు రిపోర్టులు పంపిస్తే చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు. మండల సర్వేయర్ వద్ద పెండింగ్ లో ఉన్న భూసర్వే దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రేషన్ కార్డు దరఖాస్తులను ఎంక్వైరీ చేసి లబ్ధిదారులకు వెంటనే అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు స్పీడప్ చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో క్వాలిటీ మెయింటైన్ చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు రాజీవ్ యువ వికాస్ పథకం గడువు ఈ నెల 14న ముగుస్తుండడంతో.. పథకంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా అధికారులు తప్పక సమయపాలన పాటించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహశీల్దార్ దేశ్యానాయక్, డిప్యూటీ తహశీల్దార్ సత్యం, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో గర్భిణీ గోమాత హత్య

## కిరాతకంగా చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి : డా. మోహనకృష్ణ భార్గవ



**జనగామ, ఏప్రిల్ 9: (రోమింగ్ న్యూస్) :** మానవుడు రాక్షసుడుగా మారుతున్నాడు అన్న దానికి నిదర్శనంగా జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గర్భిణీ గోమాతను కిరాతకంగా హత్య చేశారు. ఇది అత్యంత బాధాకరం, హృదయ విదారక ఘటన . జనగామ జిల్లా కేంద్రంలోని శామీర్ పేట్ రోడ్ నందు గల రైతు అన్రెడ్డి పురుషోత్తం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గల పాడి గోవు, ఆరవ నెల గర్భంతో ఉన్నది.. ఈ గోవుపై మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగలు అత్యంత కిరాతకంగా గొడ్డలితో గోవు వెనుక – పృష్ఠ భాగంపై దాడి చేసి నరికి చంపారు.. గోవు మరణంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నది.. ఆ గోవు తమ కుటుంబంలో భాగస్వామిగా భావిస్తూ అత్యంత శ్రద్ధతో పోషిస్తున్నారు.

విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ విషయం తెలిసిన వెంటనే బుధవారం తెల్లవారుజామున ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శాలలో కట్టేసివున్న గోవు తాడు తెంచి, అక్కడే ఉన్న గొడ్డలితో గర్భంపై, వెనుక పృష్ఠ భాగంపై అతి కిరాతకంగా దాడి చేసిన దృశ్యాలు, రక్తపు దారలను చూసి కంటతడి పెట్టారు.. హృదయ విదారక పరిస్థితుల్లో ఉన్న రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు.. అత్యంత కిరాతకంగా, మానవత్వ విలువలు మంటగలిపే దుశ్చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేసారు.. ఇటువంటి ఘటనలు మనుషుల్లో రాక్షస, పైశాచికత్వానికి గుర్తులని ఆయన పేర్కొన్నారు. హిందువులు తల్లిగా, ముక్కోటి దేవతా స్వరూపంగా పూజించే గోవుని, అది కూడా నిండు గర్భిణినిపై దాడి, హింసాకాండ, ఒక మతానికి సంబంధించిన విషయం కాదు, యావత్ సమాజం ఈ దుష్చర్యను తీవ్రంగా ఖండించాలని, ఇది మానవత్వానికి మంట కలిపే చర్యగా భావించాలని అన్నారు.. ఇటువంటి ఘటనలు జరుగకుండా పోలీస్లు చర్యలు తీసుకోవాలని, దుండగులను వెంటనే అరెస్టు చేసి ఏనిమల్ ఆక్ట్, కవ్ ఆక్ట్ ప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి రాక్షసులకు గట్టిగా గుణపాఠం చెప్పాలని , రైతు కుటుంబానికి సహాకారం తో పాటుగా గోవులను అందించాలని ఆయన కోరారు .

ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, చిక్కుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు..

